
# దేవుడి న్యాయ

గంటి రమా



గేటులో డాక్టర్ పినాకహస్త కారు ఆగింది.

"డాక్టర్ వచ్చినట్టున్నారు" అంది ప్రియాంతి. రఘుకు తెలుసు, డాక్టర్ కారు చప్పుడు వినగానే ప్రియాంతి ముఖం వికసిస్తుందని.

ప్రియాంతి ఆ గదిలో నుంచి వెళ్ళిపోయింది. రఘు లెక్కపెడుతున్నాడు. గేట్లో గూర్ఖా వుంటాడు. డాక్టర్ కారు హారన్ వినగానే పెద్దగేటు తెరుస్తాడు. దానికి పదిహేను సెకన్లు. కారు గేటులో ప్రవేశించి భవనం పోర్టికోలోకి రావడానికి మరో పదిహేను సెకన్లు, హాలుదాటి మేడమెట్లెక్కి రావడానికి, తన రూములోకి రావడానికి మరో అరనిముషం, మధ్యలో చిన్న చిన్న అవాంతరాలకు మరో నిముషం. రెండు నిముషాలలో డాక్టర్ ఇక్కడ వుండాలి. కానీ డాక్టర్

పైకి రావడానికి పది నిముషాలపైనే పడుతుంది.

రఘు పళ్లు పటపట కొరికాడు. ప్రియాంతి అందమైన పేరు, అలాగే అందమైన రూపం. కాంతి పరావర్తనం చెందే చక్కటి వంటి నునుపు. రాగి కలవని పసిడి ఛాయ, ముదురు ఆకుపచ్చ చీరపైన మామిడి వంకీల బుటాలు కలిగిన చీర కట్టింది. ఆకుపచ్చ రంగేవున్న జాకెట్టు, ఆ చీరలో ప్రియాంతి బాగా మాగిన బంగినపల్లి మామిడిపండు చెట్ల ఆకులమధ్య కనీ కనపడకుండా వున్నట్లు అందంగా వుంటుంది. డాక్టర్ యాక్టివ్‌గా వుంటాడు. డాక్టర్ రాగానే ప్రియాంతి క్రిందకెళ్లిపోతుంది. రఘు ఊహించగలడు.



రఘుకి ముప్తయి అయిదేళ్లుంటాయి. చక్కగా మెయిన్‌టెయిన్ చేసిన బాడీ, ఆరోగ్యకరమైన అలవాట్లు. రఘు కెమికల్ ఇంజనీర్. ఆంధ్రా కెమికల్స్, ఆంధ్రా కాస్మొటెక్స్, రఘు వంశీ స్పిన్నింగ్ మిల్స్ అధినేత. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఒకప్పుడు.

ఇరవై నాలుగు గంటలూ శ్రమించినా అలసట పొందని శరీరం, మెదడు. కోట్ల వ్యాపారాన్ని సునాయాసంగా నిర్వహిస్తూ సాంఘిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అందంగా, బలంగా, చురుగ్గా వుండే రఘు ఎందుకో పెళ్లి చేసుకోలేదు. ప్రియాంతిని చూసేవరకు వ్యాపారంలో ఎప్పుడూ తప్పని రఘు 'గెస్టిమేట్' ప్రియాంతి విషయంలో తప్పింది. అతని అడుగు తప్పటడుగు అయింది.

ప్రియాంతిని అమితంగా విశ్వసించాడు. తన చిరకాల స్నేహితుడైన డాక్టర్ పినాకహస్త పినతల్లి కూతురని పరిచయం చేసినప్పుడు రఘు అనుకోలేదు ఆమె తన భార్య అవుతుందని. తన జీవిత గమనాన్నే మార్చేస్తుందని. చకచకా పెరిగిన పరిచయం డాక్టర్ ప్రోద్బలం ప్రియాంతి పిచ్చెక్కించే అందం. జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకున్న రఘు నిర్ణయం మీద 'కేతునీడ' పడింది. రఘు ప్రియాంతిని వైభవంగా పెళ్లి చేసుకున్నాడు.

నెలరోజులు వ్యాపారాలన్నీ మిగిలిన డైరెక్టర్ల మీద వదిలి విదేశాల్లో విహార స్థలాలన్నీ చుట్టి వచ్చాడు. ప్రియాంతితో జీవితం మధురసంలా, అమృతంలా వుంది.

ఆరునెలలకుగాని ప్రియాంతితో తన వివాహపు దారుణ ఫలితం తెలియలేదు. అప్పటికి పూర్తి కాదు.

ఎప్పుడూ అనారోగ్యమనేది ఎరుగని రఘుకు అనారోగ్యం బీజం అంకురించింది. నిగనిగలాడే చర్మం రంగు కోల్పోయింది. ఆకలి వుండేదికాదు. చెప్పలేని నీరసం. నిస్సత్తువ, తుమ్మెద రెక్కలాంటి జుట్టు రాలిపోయి తలా, ముఖం అసహ్యంగా తయారయ్యింది.

ప్రియాంతి తనవంతు సేవ చేసిందని కృతజ్ఞతగా అప్పుడనుకున్నాడు. కానీ ప్రియాంతి తనకు వైద్యం పేరుతో 'స్లోపాయిజన్' ఇస్తోందని అప్పుడు తెలియదు.

డాక్టర్ పినాకహస్త ట్రీట్‌మెంట్ చిరకాల మిత్రుడ్ని నమ్మడం రఘు మరో పొరపాటు. పెదాలపై తీయటి మాటలు, ప్రియాంతిలాగే వెన్నెల కురిపించే పినాకహస్త కూడా రఘుని మోసం చేసాడు.

ఇద్దరూ పయోముఖ విషకుంభాలే. గోముఖ వ్యాఘ్రాలే!

ఆ విషయం ప్రైవేటు నర్సు స్వరూప వచ్చేటంతవరకు తనకు తెలియదు.

ఈ లోపల జరగకూడని విషయాలు జరిగిపోయాయి. డీప్ డిప్రెషన్లో తనకి జీవితం మీద విరక్తి పుట్టి తన ఆస్తిపాస్తులు ప్రియాంతి పేర రాసేసాడు. కంపెనీ మేనేజ్‌మెంట్లో ప్రియాంతి పాల్గొనడం కష్టం కాకూడదని. రోజూ డైరీ రాసే రఘు 'తనకిక జీవితం శూన్యంగా వుందని, మరణమే శాంతినిస్తుందని' రాసుకున్నాడు.

ప్రియాంతి ప్లానులో భాగమే నర్సు స్వరూప. పట్టణంలో అత్యంత ధనవంతుడు రోగం బారిన పడితే అదో వార్త. ప్రియాంతి రఘును స్లోపాయిజన్ ద్వారా హతమార్చాలని పథకం వేసుకుంది. తన చేతులకు మట్టి అంటకుండా రఘు వారసురాలిగా ఆస్తి చేజిక్కించుకోవడమే అల్టిమేట్ ప్లా... మెంట్‌లో లోపం లేదని నిరూపించుకోవడానికి పెయిడ్ నర్సు సేవలు ఇంట్లో.

రఘు శరీరం స్వాధీనంలో లేదు. నడుము కింది భాగం చచ్చుపడిపోయింది. కుడిచేయి కదపలేదు. వీల్‌చెయిర్ లేకపోతే కదలలేదు.

లోకం కోసం ఏర్పాటు చేసిన స్వరూప

పదిరోజులు మాత్రమే పని చేసింది. చక్కటి సేవ చేసేది. అయితే పదోరోజు...

''రఘుగారూ! రేపట్నుంచి మీ పనిలోకి రాను'' అంది. మ్లానమైన ఆమె వదనం చూసి అడిగాడు రఘు ఎందుకని.

అప్పుడూ చూసాడు ఆమె కళ్లల్లో కన్నీళ్లు. ఆ కన్నీటి మేఘాలతోపాటు పిడుగులాటి వార్త చెప్పింది స్వరూప.

''నేను కూటికి కటిక పేదదాన్ని. గుట్టుగా బతుకుతూ నర్సు కోర్సు పూర్తి చేసాను. దుర్భరమైన దారిద్ర్యంలో కూడా ఏనాడూ ఇంత నీచంగా నేనాలోచించలేదు. అయాచితంగా లాటరీ వస్తేనో అనో, ఎవరైనా డబ్బు పడేసుకుంటే, నగ జేజార్చుకుంటే అవి నాకు దొరకాలని ప్రార్థించేదాన్ని. అది తప్పని తెలిసి పశ్చాత్తాపపడేదాన్ని. అలాటిది నిన్న మేడమ్ నాకు లక్ష రూపాయలిచ్చారు మీకు సైనేడ్ విషం ఇమ్మని. నా మీదకు కేసు రాకుండా డాక్టర్ హస్తగారు చూసుకుంటారని. నాకు అంత డబ్బెందుకు!

అప్పుడు అనుమానం వచ్చింది. మిమ్మలను ఎందుకు చంపాలనుకుంటున్నారో! ఆ ప్రశ్నకు తేలిగ్గా జవాబు దొరికింది. మీ ఐశ్వర్యం. వాళ్ల క్రూయల్ గేమ్‌లో నన్నో పావులా ఉపయోగించు కోదలుచుకున్నారు. మీకిచ్చే మెడిసిన్స్ మరణింపజేసే విషాలు. నాకు వేరే ఉద్యోగం దొరికిందని, అది గవర్నమెంట్‌ది కాబట్టి ఈ ఉద్యోగం మానేస్తున్నానని చెప్పాను. డాక్టర్ హస్త నాకు లంచం ఇస్తానన్న విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. ఇక ఇక్కడ నేనెలా వుండగలను!''

స్వరూప కళ్లు కన్నీటి కడలిలా మారిపోయాయి. ''రఘుగారు మిమ్మల్ని ఆ దేవుడే రక్షిస్తాడు'' అని ఆఖరి వీడ్కోలు చెప్పి ఆమె వెళ్లిపోయింది.

రఘు మెదడులో ఆటంబాంబు పేలినట్టయింది.

తన చిన్ననాటి చెలికాడు, తన సహధర్మచారిణి ఇద్దరూ తనని మట్టుపెట్టాలని చూస్తున్నారు. చీకటి గుహలాటి ఈ మారుమూల గదికి మార్చారు.

ఆ తరువాత మరో పిడుగులాటి నిజం అవగతమైంది.

ప్రియాంతి, డాక్టర్ హస్త తన పరోక్షంలో సాగించే కామక్రీడలు.

ఆమె డాక్టర్ హస్త పినతల్లి కూతురు కాదు. ఈ సినిస్టర్ గేములో ఇద్దరూ ఈక్వల్ పార్టనర్స్.

రఘు తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

ఎవరికీ అన్యాయం చేయని తానెందుకు ఈ అన్యాయానికి గురవుతున్నాడు. ఇదే దేవుడి న్యాయమా!



### అమ్మాయి

''ఏమిటండీ అలా వున్నారు? మా నాన్న మీకు టీవీ, ఫ్రిజ్, స్కూటర్ అన్నీ ఇచ్చాడుగా?''
''అన్నీ ఇచ్చాడుగానీ పెళ్లికి ముందు ఫోటోలో చూపించిన అమ్మాయిని మాత్రం ఇవ్వలేదు'' నీరసంగా చెప్పాడు సాంబయ్య.

—పి.వి.రమణకుమార్
(చిలకలూరిపేట)

ప్రియాంతి తనదనుకున్నప్పుడు డాక్టర్ తన మిత్రుడనుకున్నప్పుడు మెంటల్ డిప్రెషన్‌లో వుండేవాడు.

ఇప్పుడు రాక్షసుల్లాటి వాళ్లమీద పగ, తనను అంతం చెయ్యాలనుకున్న వాళ్లని అంతం చెయ్యాలి. ఎలా!

ప్రేమకు, అనురాగానికీ లోబడి తన జాగ్రత్తను విస్మరించాడు.

తన చేతికి ఒక దుమ్ముకణం అంటకుండా తన పని చేసుకోవాలనుకున్నాడు హస్త. అదే పని తనూ చెయ్యాలి? ఎలా? ఎలా? తనకు కాళ్లు పని చేయవు. ఒక చెయ్యి పూర్తిగా పని చేయదు. ఒక చెయ్యి పాక్షికంగా. తనకి సహాయం చెయ్యడానికి ఎవ్వరూ లేరు.

డాక్టర్‌కు శారీరక బలం వుంది. అద్భుతమైన తెలివితేటలతో తనని సీన్‌లోనుంచి తొలగించగలడు. ప్రియాంతి ఈజ్ కరోర్‌పతి. డబ్బుతో న్యాయాన్ని కూడా కొనగలదు.

''లెవెల్ ప్లేయింగ్ గ్రౌండ్'' అని బిజినెస్‌లో అంటారు. అలాటి పరిస్థితుల్లో తను ఎన్నోసార్లు గెలిచాడు. మరిప్పుడు? నో లెవెల్ ప్లేయింగ్ గ్రౌండ్! ఎస్! ఏదో చేయాలి. తీవ్రంగా ఆలోచిస్తూ వుంది రఘు మెదడు. అప్పుడు తట్టింది. అలా జరిగితే న్యాయం జరిగినట్టే.

అప్పుడే అడుగుపెట్టాడు డాక్టర్ పినాకహస్త. అతనిప్పుడు స్నేహితుడిలాలేడు. శవాన్ని దొంగతనంగా పీక్కు తినే గుంటనక్కలా వున్నాడు. వెనుక ప్రియాంతి మిలమిల మెరిసే మిన్నాగు రఘుకి తెలుసు. బయటకు వెళ్లిన తరువాత వాళ్లేం చేస్తారో మారుమూల వున్న ఈ గది కిందే వుంది తన కారు గారేజ్. అక్కడుంది తనకు అత్యంత ఇష్టమైన బ్లూబర్డ్ కారు. తన కారు గారేజీ చాలా విశాలంగా కట్టించుకున్నాడు. ఫాను, ఫోను ఏర్పాటు చేసుకున్నాడు. కారుని శుభ్రం చేస్తూ అలసిపోతే కూర్చోడానికి సోఫా. అది కారు గారేజీ అనడంకన్నా సింపిల్ లివింగ్ రూమ్ అంటే సరిపోతుంది. ఆ కారు గేరేజీ ప్రక్కనే తన కిష్టమైన రోజ్ గార్డెన్.

తన కారు గేరేజ్ వాళ్ల రహస్య సమాగమపుచోటు. డాక్టర్ హస్త ఏమాత్రం ఛాన్స్ తీసుకోడు. ఇంట్లో వున్న నౌకర్లెవ్వరూ అటురారు. గార్డెన్‌లో మాట్లాడుతూ వుంటారని అనుకుంటారు. నో ఎవిడెన్స్.

''హలో రఘూ! ఎలా వున్నావ్?'' నవ్వుతూ అడిగాడు హస్త.

''ఓన్లీ ఫ్యూ డేస్. తర్వాత నీకంతా విశ్రాంతే'' అని దగ్గరగా వచ్చి రఘుని పరీక్షించి ప్రియాంతి వైపు చూసి ''ఇంక్రెడిబుల్ ఎలా ఎలా జరిగింది'' అని అడిగాడు.

''ఏమైంది డాక్టర్?'' అమాయకంగా అంది






### 'పురి' దీవెన

కొడుకు బొబ్బిలిసింహం, తండ్రి బొబ్బిలిపులి. తనయుడి చిత్రం విజయవంతంగా వందరోజులు ప్రదర్శింపబడిన తరువాత తండ్రిగా ఎన్‌టిఆర్ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత హాజరయిన మొదటి విజయోత్సవ సభ ఇది. అయితే ఎన్టీఆర్‌కి పర్సనల్‌గా బొబ్బిలి మకుటంగా సినిమా ప్రారంభించినప్పుడే ఈ సినిమా విజయవంతం అవుతుందని ప్రొడ్యూసర్‌కి (తివిక్రమరావు.టి.) జోస్యం చెప్పాడట ఎన్‌టిఆర్. నిజమే బొబ్బిలిసింహం విజయోత్సవ వేడుకల్లో ఎన్‌టిఆర్ పులిలాగే ఎంటరయ్యి దీవెనలందించారు.

—సాయిరాం



ప్రియాంతి. డాక్టర్ హస్త రఘువైపు చూసి ప్రియాంతితో అన్నాడు "ఆ ప్రక్క గదిలోకి వస్తారా" అని అడిగాడు.

అప్పుడు ధ్వనించింది రఘు గొంతు ఫిరంగిగుండులా!

"స్టెడియం డాక్టర్ నాకంతా తెలుసు. ప్ డోంట్ ప్లే హైడ్ అండ్ సీక్..."

డాక్టర్ హస్త, ప్రియాంతి ఇద్దరూ స్థాణువులై నిలబడ్డారు.

"అలా బిగిసిపోకండి. నాకు ముందే తెలుసు. నాకు స్లోపాయిజన్ ఇవ్వబడుతోందని. ఇప్పుడు నేను మీరిచ్చే మందు తాగడంలేదు..." రఘు అన్నాడు తాపీగా.

కొన్ని నిముషాల్లో ఇద్దరూ తేరుకున్నారు.

"లుక్! నా చిరకాల మిత్రుడా! ప్రియాంతికి నా ఆస్తి కావాలి. కొంత నీకిస్తానని మధ్యపెట్టి వుంటుంది. అందుకే ఆశపడ్డావు. సునాయాసంగా కోట్లు వస్తాయంటే ఎవరికైనా ఆశే. నీ తప్పులేదు. ఈ విలాసవంతమైన జీవితం నాకూ విసుగ్గా వుంది. మరణపు ఒడిలో సేద తీరుదామని నాకూ వుంది. సో మీరు నన్ను చంపే ప్రయత్నం చేయనక్కర్లేదు. నేనే మీకు సాయం చేస్తాను... నా అంతట నేనే చచ్చిపోతాను సో బి రిలాక్స్‌డ్" రఘు అన్నాడు.

డాక్టర్ హస్త ముందు రఘు అన్న మాటల షాక్ నుంచి తేరుకున్నాడు.

"ఒరే రఘూ నీకంతా తెలిసిపోయింది. ఏం చేయాలన్నా చేయులేని అసహాయ స్థితిలో వున్నావు. బయట ప్రపంచానికి నీకు లింకు నేనూ, మేడమ్ ప్రియాంతి. నీ ఊహ కరెక్టే. ఈ ప్లానులో నా లాభం రఘువంశీ స్పిన్నింగ్ మిల్లు. ప్రతిరోజూ దినం దినం పేషెంట్లని చూసి చూసి విసిగిపోయాను. లైఫ్ ఎంజాయ్ చెయ్యాలనుకున్నాను. మేడమ్ గారు చెప్పిన ప్లానువిని పడిపోయాను. క్షమించు చిన్ననాటి మిత్రమా!"

రఘు సానుభూతిగా చూసి అన్నాడు డాక్టర్ హస్తతో. "పినాకీ! నీకు తెలుసు నాకు బ్లూబర్డ్ కారంటే ఎంత ఇష్టమో. అందుకే అదున్న నా గేరేజీని పర్సనల్ రూమ్‌లా మార్చుకున్నాను. అలాగే ఆ ప్రక్కనున్న రోజ్‌గార్డెన్, ఆ గార్డెన్‌లో నా సమాధి కట్టించు. చల్లగా వుండే పాలరాతితో, సున్నంతో, దానికి ఒక వారం పడుతుందికదా? నా కారును నేనీ జన్మకు చూడలేను. దాని పెట్రోలు వాసన ఆఘ్రాణిస్తాను. బేటరీ చార్జి కోసం ఎలాగూ కొన్ని నిముషాలు స్టార్ట్ చెయ్యాలికదా. అది ఈ గదిలోకి వచ్చేటట్లు చెయ్యి. నా డిప్రెషన్ సంగతి డైరీలో రాసాను. సమాధి పునాదులు లేచినప్పుడు నా చేతికి పిస్టలియ్యి, నన్ను కాల్చుకు చచ్చిపోతాను. ఇదే నా ఆఖరి కోరిక. నీమీద ఏ కేసూ రాదు."

డాక్టర్ హస్త మనసు వేగంగా పని చేస్తోంది. అయితే రఘుకింకా ప్రియాంతితో తన సంబంధం తెలియదు. ఆస్తి ఒక్కటే ఆకర్షణ అనుకుంటున్నాడు. అదీ ఒకందుకు మంచిదే. రఘు కోరిక కోరికలో అసమంజసం ఏమీ కనబడడంలేదు. తనకి తానే ఆత్మహత్య చేసుకుంటానంటున్నాడు. పైన గులాబీ తోటలో పాలరాయి సమాధి...అదేమంత పని కోట్ల ఆస్తి వస్తూంటే చిన్న సమాధి కట్టించడానికేం?

"ఆల్‌రైట్. ఇంతవరకూ వచ్చిన తరువాత ఇక చెప్పక తప్పదు. పిస్టల్‌తో కాల్చుకుంటే పోలీసులకు అనుమానం వస్తుంది. నీ చేతులు సరిగ్గా పని చెయ్యవు. నువ్వు ఎలా కాల్చుకుంటావ్. అందుకని నాదో సజెషన్..."

"చెప్పు" అన్నాడు రఘు.

"నేను ఎఫెక్టివిటీ ఆఫ్ పాయిజన్స్ ఆన్ మజిల్ అట్రోఫీ అన్న ఆర్టికల్‌లో చదివాను. కండరాల వీక్‌నెస్‌కి తక్కువ మోతాదులో విషమిస్తే మంచి ఫలితం వుంటుందని. నీకు సైనెయిడ్ ఇస్తాను. మెడికల్‌గా నేను ఎలిబీ సంపాదించుకుంటాను. ఈ స్టుపిడ్ పోలీసులకు ఏం తెలుసు"

రఘు కళ్లల్లో నీళ్లు "థాంక్స్‌రా. నా కోరిక మన్నించినందుకు. కానీ చిన్న సవరణ. నా సమాధి ఏదో పది అడుగులు బై పది అడుగుల వేలబారు దిమ్మగా వుండకూడదు. పూల ఆర్చీలతో, గుమ్మాలతో ఒక భవనంలా వుండాలి. మహా అయితే నాలుగైదు లక్షలు అవుతాయి. నాకున్న కోట్లలో అది ఎన్నోవంతు..."

డాక్టర్ హస్త కొన్ని క్షణాలు ఆలోచించాడు. ఆఖర్న "సరే" అన్నాడు. వెడుతూ వెడుతూ "రేపు పని ప్రారంభిస్తాను" అన్నాడు.

డాక్టర్ హస్త పర్‌ఫెక్ట్ ప్లానుకు, రఘు పర్‌ఫెక్ట్ ప్లాను ప్రతిగా తయారయింది.

చేతికి దుమ్ము అంటకూడదు.

★ ★ ★

మర్నాడు పనివాళ్లు పని మొదలుపెట్టారు. రఘువున్న గది నుంచి ఒక అంగుళం డయాతో ఒక రంధ్రాన్ని డ్రిల్ చేసారు. గారేజీలో నుంచి వచ్చే కారు ఎగ్జాస్ట్ పొగలు రఘు రూములో ప్రవేశించగల-




## జాగ్రత్త


భార్యాభర్తలిద్దరినీ పరీక్షించిన తరువాత డాక్టర్ అన్నాడు "మీలో లోపం వుంది సార్"

"అయితే మాకు పిల్లలు పుట్టరా డాక్టర్?"

"మీ ఆవిడకు పిల్లలు పుడతారు 'జాగ్రత్త'గా చూసుకోండి" అన్నాడు డాక్టర్.

—ఆర్. సురేంద్రబాబు
(వి.సావరం)






## ఫామిలీ హీరో

శోభన్‌కి ఓ విశిష్టమైన వ్యక్తిత్వం వుంది. ఇప్పటికీ లేడీస్‌లో విపరీతమైన ఫాలోయింగ్ వుంది. తమిళ చిత్రం 'వరవుచ్చిట్టగా సెంబు పత్తనా' ఆధారంగా నిర్మిస్తున్న లక్ష్మీదాదెడు అత బారెడు చిత్రం తాలూకు రికార్డింగ్ టైమ్‌లో మాదడం జరిగింది. మహా బిగ్ హిట్ అవుతుంది. శోభన్, జయసుధ పోటీపడి నటించారు. ఈ సంవత్సరంలో కుటుంబ చిత్రాలకు శ్రీకారం చుట్టింది ఇదే. అయితే, మరో పెద్ద హిట్టిచ్చిన మనవరాలి క్షేమం, శోభన్ సాధించేస్తాడే అని చెప్పవచ్చు. శోభన్‌కి ముందుగానే కంగ్రాట్స్ చెబుదాం!

—సాయిరాం






వు.

రోజ్‌గార్డెన్ సగం మేర శుభ్రం చేయించారు. పనివాళ్లు బిలబిలలాడుతూ పనులు చేస్తున్నారు. కంకర, ఇసుక వచ్చి పడింది.

నమ్మకమైన పనివాళ్లు ఉండబట్టలేక రఘుని అడిగారు "నేనే అడిగాను. రోజ్ గార్డెన్‌లో నాకు చల్లని భవనం కట్టించమని పాలరాయితో, సున్నంతో ఇందులో ఏంలేదు" అని రఘు చెప్పడంతో వాళ్లు వెళ్లిపోయారు.

విశాలమైన కారు గేరేజ్‌లో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కి సంబంధించిన మార్బుల్, లైమ్‌ల బస్తాలు పేర్చారు. బ్లూ బర్డ్ కారు రోజుకోసారి స్టార్ట్ చేస్తున్నారు. ఆ పొగ రఘు గదికి గొట్టంద్వారా వస్తూ వుంది.

వారం రోజుల తరువాత

డాక్టర్ పినాకహస్త వచ్చాడు చేతిలో చిన్న సీసాతో.

"రఘూ! మన వప్పందం ప్రకారం పునాదులు పూర్తయ్యాయి. ఇక నువ్వు ఇది తీసుకోవాలి" డాక్టర్ రహస్యంగా అన్నాడు రఘుతో.

ఆ సీసాలో పాయిజన్ వుంది.

రఘు ఆ క్రితం రోజే తన ప్రియమైన కారును చూసుకునేందుకు వచ్చాడు. అక్కడి పరిస్థితుల్ని చూసాడు. నౌకర్ల సాయంతో మళ్లీ పైకి వచ్చాడు.

డాక్టరూ, ప్రియాంతి కులాసాగా కాలం గడిపే ఏర్పాటుకి భంగం కలగలేదు. బిల్డింగ్ మెటీరియల్ వున్న ఆ విశాలమైన గేరేజ్‌లో అదీ గమనించాడు. సున్నపురాళ్ల బస్తాలు, బ్లూబర్డ్ కారున్న వైపు పేర్చారు ఎత్తుగా, గుట్టగా.

రఘు నిర్లిప్తంగా నవ్వి అన్నాడు. "డియర్ డాక్టర్! ప్రియాంతి మీరిద్దరూ తలుపు దగ్గరగా వేసి వెళ్లండి. నేను లోపల తలుపు వేసుకుంటాను. నా బలహీనత కారణంగా దానికి కొంత టైమ్ పడుతుంది. సాయంత్రం వచ్చి నా శవాన్ని మార్చ్యురీకి పంపండి ఆ తరువాత గార్డెన్‌లో నా..."

చివరి మాటలు మాట్లాడుతున్నప్పుడు అతని గొంతు మూగబోయింది.

డాక్టర్, ప్రియాంతితో కలిసి క్రిందకి వెళ్లిపోయాడు తలుపు దగ్గరగా వేసి.

కొన్ని క్షణాలు ఆగాడు రఘు. వీల్ చెయిర్ తోసుకుంటూ తలుపువరకు వెళ్లి తలుపు గడియపెట్టాడు. మళ్లీ వెనక్కు వచ్చాడు. నెమ్మదిగా వీల్ ఛైర్ నుంచి క్రిందకి జారాడు. తల నేలకానించి పడుకున్నాడు.

అతడనుకున్న చప్పుడు వినబడింది. కారు గేరేజీ మూసిన శబ్దం. ఫాను, లైటు వేసిన శబ్దం. సన్నగా మాటలు, పరవశపు మూల్గులు. డాక్టర్ అండ్ ప్రియాంతి దొంగతనంగా కలుసుకునే ప్రేయసీ ప్రియుల మనస్తత్వం రఘు సరిగ్గానే ఊహించాడు.

మంచినీళ్ల గ్లాసు తీసుకున్నాడు. గేరేజీలోకి వున్న గొట్టం గుండా నెమ్మదిగా ఆ నీటిని గేరేజీలోకి జారవిడిచాడు రఘు. వాటర్ అండ్ లైమ్. డెడ్లీ కాంబినేషన్.

నిశ్శబ్దంగా నీరు గారేజీలోకి వెళ్లింది. సరిగ్గా అక్కడే వుంచిన బస్తాల మీదకు— అది లైమ్ స్టోన్ వున్న బస్తాలు.

★ ★ ★

కొన్ని క్షణాల నిరీక్షణ తరువాత అతననుకున్నది జరిగింది.

వీల్‌ఛైర్ మీద నుంచి లేవబోయాడు. కొద్దిపాటి శ్రమ తరువాత కాళ్లల్లో శక్తి వచ్చింది. చేతులతో పాకుకుంటూ తలుపువరకు వచ్చాడు. సులభంగానే తలుపు తెరుచుకుంది.

తలుపు తీసాడు నౌకర్లు కనబడ్డారు.

"అయ్యా" అన్నారు.

"నన్ను కారు దగ్గరకు తీసుకువెళ్లండి" అన్నాడు. వాళ్లతన్ని భుజంమీద మోసుకుంటూ హాలులోకి తీసుకువచ్చారు.

రఘు అక్కడ ఆగమని సౌంజ్ఞ చేసాడు. ఫోను దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫోను చేసాడు.

"పోలీస్‌స్టేషన్. మా ఇంట్లో అగ్నిప్రమాదం కారు గేరేజ్‌లో. అక్కడ డాక్టర్ పినాకహస్త, నా భార్య ప్రియాంతి వున్నారు. వెంటనే రండి. ఫైర్‌స్టేషన్‌కు ఫోను చేయండి. నో...నో... నేను పెరాలిటిక్"

ఫోను పెట్టేసాడు.

అరగంట తరువాత పోలీసులు వచ్చారు.

"సారీ రఘుగారు! సున్నపురాయి బస్తాలకు ఎక్కడో తడి తగిలి అంటుకున్నాయి. కారుకి సంబంధించిన ఆయిల్, పెట్రోలు వుండడంవల్ల త్వరగా మంటలంటుకున్నాయి."

"మరి డాక్టర్... ప్రియాంతి"

"నో ఛాన్స్. వాళ్లు బయటకు వచ్చే అవకాశమే లేదు. దే ఆర్ రెడ్యూస్‌డ్ టూ యాషస్. ఇద్దరూ బూడిదయిపోయారు. ఇటీజ్ టెరిఫిక్ ఆక్సిడెంట్" పోలీసు ఇనస్పెక్టర్ అన్నాడు.

సున్నపురాయి బస్తాలమీద నీళ్లు పొయ్యడం, అక్కడున్న వాళ్లిద్దరూ కాలిపోవడం రఘు అనుకున్నట్లే జరిగింది.

"టిట్ ఫర్ టాట్. ఇది దేవుడి న్యాయం"

ఇంకో ఫోను చేసాడు. నర్సు స్వరూప పలికింది.

"స్వరూపా! నీవల్ల బ్రతికాను" అన్నాడు రఘు.

"మరో గుడ్‌మ్యాన్ సార్. ఒక నెలా, రెండునెలల ట్రీట్‌మెంట్‌తో మీరు పూర్వపు రఘు అవుతారు"

తృప్తిగా వుంది రఘుకి. శరీరంలో ఏదో కొత్త జీవశక్తి ప్రవేశించినట్టయింది.

"ఎస్ ఇదే దేవుడి న్యాయం" అనుకున్నాడు దీర్ఘంగా ఉచ్ఛ్వాస తీసుకుంటూ. ★



### శత్రువు

"ఏవండీ! మీకెవరైనా బద్ధశత్రువు వున్నారా?"


"ఆ! సుబ్బారావు అనే వ్యక్తి వున్నాడు"

"ఇంతకీ అతను ఏం చేసాడు?"

"మన పెళ్లి!"

—పణితి విజయ్య ప్రకాష్
(చిలకలూరిపేట)





### దొంగ హిట్టు

'అమ్మదొంగ' చిత్రం చాపకింద నీరులా చినిపించి హిట్ అయ్యి కూర్చుంది. కృష్ణ మూడు విభిన్న పాత్రల్లో అదరగొట్టేసాడంటున్నారు. నిజానికి కృష్ణ, సౌందర్యల కాంబినేషన్‌కి ప్రేక్షకుల్లో యమ్మ క్రేజు వుండడానికి నిదర్శనం కృష్ణ స్టెప్స్‌కి థియేటర్‌లో పువ్వులు చల్లడం, సినిమా చూసిన రెండున్నర గంటలపాటు వినోదమే ప్రధానమనుకుంటే అది కృష్ణ చిత్రంలో పుష్కలంగా లభిస్తుంది.

—సౌమిరాం

